మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 12 సంచిక :346 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 05-05-2024 పేజీలు :4 వెల : 2రూ



# తెలంగాణలో దూసుకుపోతున్న కాంగ్రెస్

**నమస్తే హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేతలు రంగంలోకి దిగుతున్నారు. రేపటి నుంచి రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలోకి రాబోతున్నారు. నమస్తే

కాంగ్రెస్ జాతీయ నాయకుల ఎన్నికల సభలకు రాష్ట్ర కాంగ్రెస్ షెడ్యూల్?ని సిద్ధం చేసింది. పార్లమెంటు ఎన్నికలక గడువు దగ్గర పడుతున్న కొద్ది ప్రచారంలో జోష్ పెరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రమంతా పర్యటిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సభలను.. కార్నర్ మీటింగ్లతో దూకుడు పెంచారు. ఎన్నికల గడువు దగ్గర పడుతున్న వేళ పార్టీ అగ్ర నాయకుల్ని కూడా తెలంగాణలో ప్రచారానికి పిలవాలని నిర్ణయించారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం ఆదివారం నుంచి మొదలుకాబోతోంది. తర్వాత ప్రియాంక గాంధీ, ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అవసరాన్ని బట్టి సోనియా గాంధీతో ఎన్నికల ప్రసంగాన్ని ఇప్పించాలని పార్టీ భావిస్తోంది. ఆదివారం నాందేడ్ నుంచి రాహుల్ గాంధీ నేరుగా నిర్మల్?కి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తారు. ఉదయం 11 తర్వాత నిర్మల్?లో ఎన్నికల ప్రచార సభ జరగనుంది. ఆదివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలు నిర్మల్?కి చేరుకుంటారు. నిర్మల్?లో సభ ముగిసిన తర్వాత రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు నేరుగా అలంపూర్?కు చేరుకుంటారు. అలంపూర్?లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు రాహుల్ గాంధీ సభ ప్రారంభం కాబోతోంది. సభ ముగిసిన తర్వాత నేరుగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకి రాహుల్ గాంధీ చేరుకుంటారు. సమయాన్ని బట్టి తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం కాబోతున్నారు. తెలంగాణలో రాష్ట్ర రాజకీయాలు ఎన్నికల్లో పార్టీ పరిస్థితి ఇలాంటి అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఆ తర్వాత ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. ప్రియాంక గాంధీ మే 6 సాయంత్రం హైదరాబాద్?కు చేరుకుంటారు. వరుసగా రెండు రోజులపాటు తెలంగాణలో నిర్వహించనున్న ఎన్నికల సభల్లో ప్రియాంక గాంధీ పాల్గొంటారు. 7 ఉదయం 11 గంటలకు కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్ పల్లి కార్నర్ మీటింగ్?కు హాజరవుతారు. మే 8 న సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్ రోడ్ షోలో పాల్గొంటారు. ఆ తర్వాత మే 9న రాహుల్ గాంధీ తిరిగి తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. మరోవైపు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే కూడా ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

## ఒక పార్టీ.. ఒకే రోజు..
# రెండు దీక్షలు.



**నమస్తే హైదరాబాద్ :** కీలక ఎన్నికలకు ముందు.. తెలంగాణ హస్తంలో మాదిగ రాజకీయం ముదురుతోంది. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా సీఎం రేవంత్..మాదిగలకు అన్యాయం చేస్తున్నారని మండిపడుతున్నారు..ఆ సామాజిక వర్గం నేతలు. రేవంత్ తీరుకు నిరసనగా ఇందిరాపార్క్ వేదికగా కాంగ్రెస్ నేత మోత్కుపల్లి చేపట్టిన మహాధర్నాకు.. %వీ=ూూ% అధ్యక్షుడు మందకృష్ణ మాదిగతో పాటు పలువురు నేతలు సంఘీభావం ప్రకటించారు.రేవంత్ పుట్టకముందే తాను ఎమ్మెల్యేనన్న మోత్కుపల్లి.. ఆయన బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో అందరూ ఏకమై మాదిగ బలాన్ని చూపించాలన్నారు. ఈ సందర్భంగా కంటతడిపెట్టిన మోత్కుపల్లి.. మాదిగలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. ఈ 2లో

## వారి కోసమే
# గవర్నర్ పదవిని వదిలేశా..



**నమస్తే హైదరాబాద్ :** సంగారెడ్డి, మే 4: కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకునేది బీజేపీ మాత్రమే అని మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు తమిళ సై హాజరై ప్రసంగించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసింది ఏమీ లేదన్నారు.అస్సలు ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివృద్ధి కేవలం మోదీతోనే సాధ్యమని.. అందుకే దేశ ప్రజలు మోదీని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని... బీఆర్ఎస్‌తో అస్సలు కాదన్నారు. ఏ పార్టీకి ఓటు వేసిన గెలిచేది మాత్రం మోదీనే అని తమిళ సై ధీమా వ్యక్తం చేశారు.

# గాడిద గుడ్డు పాలిటిక్స్..




**తెలంగాణ ముచ్చట్లు :**ప్రధాని మోదీ తెలంగాణకు ఏం చేశారు? తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చింది? గాడిద గుడ్డు ఇచ్చింది అంటూ.. సీఎం రేవంత్ రెడ్డి తనదైన శైలిలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. తెలంగాణలో ఎక్కడ సభ నిర్వహించినా ప్రజలకు రేవంత్ వేసే ప్రశ్న ఇదే. ఆన్సర్ కూడా ఇదే. తెలంగాణకు బీజేపీ పెద్ద గాడిద గుడ్డు ఇచ్చింది అంటున్నారు రేవంత్. రొటీన్‌కు భిన్నంగా ఆయన ప్రచారం నిర్వహిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల మీద తన స్టైల్‌లో విరుచుకుపడుతూనే.. కాషాయ పార్టీని స్పెషల్‌గా టార్గెట్ చేస్తున్నారు. గాడిద గుడ్డును చూపిస్తూ, బీజేపీపై గట్టిగా విరుచుకుపడుతున్నారు. దీంతో రేవంత్ ప్రచారం డిఫరెంట్ స్టైల్‌లో సాగుతోంది.తాజాగా.. కొత్తగూడెం సభలో కూడా పాత డైలాగుతోనే బీజేపీపై రేవంత్ విరుచుకుపడ్డారు. తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చింది అంటే, గాడిద గుడ్డు ఇచ్చింది అనాలంటూ జనాన్ని కోరారు. ఇలా పదే పదే అంటూ జనంలో జోష్ నింపే ప్రయత్నం చేశారు. మీరు రెడీనా? మీరు రెడీనా అంటూ ప్రజలను ప్రశ్నించారు. రేవంత్ క్వశ్చన్స్ అండ్ జనం ఆన్సర్లు కొత్త ట్రెండ్‌గా మారాయి. 2లో

## కేసీఆర్ కంటే ధార్మికుడు
# మరొకరున్నారా?'..



**నమస్తే హైదరాబాద్ :** 8 సీట్లలో బీజేపీ గెలిచేలా కాంగ్రెస్, 8 సీట్లలో కాంగ్రెస్ గెలిచేలా బీజేపీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపించారు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు. హైదరాబాద్‌లో జరిగిన మీట్ ద ప్రెస్‌లో పాల్గొన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని సమైక్యవాదులు అంటున్నారన్నారు. రేవంత్ రెడ్డికి ఆంధ్రా మూలాలున్నాయని.. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడుకోడానికి బీఆర్ఎస్ గెలవాలని ప్రజలు కోరుకుంటున్నాట్లు తెలిపారు. రాష్ట్రంలో నిశ్శబ్ద 2లో

# ఎన్నికల బరిలో దిగుతున్న విక్టరీ వెంకటేష్.!



**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు సినీ హీరో వెంకటేష్. మే 7 నుంచి ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాల్లో ప్రచారం చేయబోతున్నారు వెంకటేష్. రఘురాం రెడ్డికి సినీ హీరో వెంకటేష్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు వియ్యంకులు అవుతారు. దీంతో తన వియ్యంకుడిని గెలిపించేందుకు వెంకటేష్ రంగంలోకి దిగుతున్నారు. ఇక రఘురాం రెడ్డికి ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డి సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ 2లో

# బీఆర్ఎస్ పార్టీకి ఇంకో షాక్..




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. అందులోనూ బీఆర్ఎస్ పార్టీలో సమీకరణాలు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచి మొదలుపెడితే.. లోక్ సభ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలోనూ.. కీలక నేతలంతా పార్టీని విడుతూనే ఉన్నారు. ఇప్పటికే చాలా మంది కారు దిగి.. కాంగ్రెస్, బీజేపీ కండువాలు కప్పుకున్న విషయం తెలిసిందే. కాగా.. ఈ వరుసలో మరో కీలక నేత కూడా చేరారు.మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపినట్లు 2లో

## ఒక పార్టీ.. ఒకే రోజు..

# రెండు దీక్షలు.

ఎన్నికల్లో రేవంత్‌కు ఓటు వేస్తే మోత్కుపల్లిని చంపినట్టేనన్నారు. మాదిగల మహాధర్నాకు మద్దతు ప్రకటించిన పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేతకాని. .సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ సమాధి చేస్తోందని మండిపడ్డారు. మరోవైపు మాదిగల మహాధర్నాను పక్కదారి పట్టించడానికి సీఎం రేవంత్‌రెడ్డి పోటీ దీక్షలు చేయిస్తున్నారని మండిపడ్డారు..మందకృష్ణ మాదిగ.

# బీఆర్ఎస్ పార్టీకి ఇంకో షాక్..

రాపోలు ఆనంద్ భాస్కర్ తెలిపారు. ఏడాది క్రితం బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన రాపోలు మళ్లీ గులాబీ పార్టీకి రాజీనామా చేయటం.. ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాపోలుతో పాటు.. మెదక్ జిల్లా సీనియర్ నేత మహమ్మద్ మొహినుద్దీన్, వరంగల్ జిల్లాకు చెందిన రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు తీగల లక్ష్మణ్ గౌడ్ కూడా బీఆర్ఎస్ పార్టీని వీడినట్లు సమాచారం. మరి వీళ్లంతా ఏ పార్టీలో చేరతారన్నది తెలియాల్సి ఉంది. అయితే.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన బీఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకు బలం తగ్గుతుంది. ఓటమి కారణంగా కీలక నేతలు పార్టీ మారుతున్నారు. ఈ క్రమంలోనే లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి సత్తా చాటాలని చూస్తున్న బీఆర్ఎస్ పార్టీకి.. కీలక నేతల రాజీనామాలతో మరో షాక్ తగిలినట్టయింది.

## కేసీఆర్ కంటే ధార్మికుడుమరొకరున్నారా?'..

విప్లవం వస్తుందని.. రివర్స్ గేర్లో పోతున్న కాంగ్రెస్ నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రం దివాలా తీసిందని ముఖ్యమంత్రి చెబితే పెట్టుబులు వస్తాయా? అని ప్రశ్నించారు. రేవంత్ మాటల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందని.. పరిశ్రమలు నడుపుతున్న వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీఎం రేవంత్ బీజేపీలో చేరతారని అర్వింద్, మహేశ్వర్ రెడ్డి అంటున్నారు. దీన్ని ఆయన ఎందుకు ఖండించడం లేదని

# గాడిద గుడ్డు పాలిటిక్స్..

ఈ మధ్య సీఎం రేవంత్ రెడ్డి తన ప్రతి ఎలక్షన్ క్యాంపెయిన్ లోనూ గుడ్డు ప్రాపర్టీని గట్టిగా వాడేస్తున్నారు. తెలంగాణకు బీజేపీ ఇచ్చింది ఈ గాడిద గుడ్డేనంటూ సెటైర్లు వేస్తున్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు చేసిందేం లేదంటూ ఈ గుడ్డును సింబాలిక్‌గా జనాలకు చూపిస్తున్నారు రేవంత్‌రెడ్డి. ఇక సోషల్ మీడియాలోనూ గాడిద గుడ్డును గట్టిగానే ప్రమోట్ చేస్తోంది అధికార కాంగ్రెస్. జీఎస్టీ రూపంలో తెలంగాణ నుంచి డబ్బులు వసూలు చేసి%ౌ%తిరిగి గాడిద గుడ్డును ఇస్తోందంటూ ముమ్మరం ప్రచారం నిర్వహిస్తోంది. మోదీ సొంత రాష్ట్రానికి మాత్రం భారీగా నిధులు కేటాయిస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేస్తోంది తెలంగాణ కాంగ్రెస్..

# ఎన్నికల బరిలో దిగుతున్న విక్టరీ వెంకటేష్.!

పెద్ద కుమార్తె ఆశ్రితను, చిన్న కుమారుడు అర్జున్ రెడ్డి ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో రెవెన్యూ శాఖ మంత్రిగా కొనసాగుతున్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమార్తె సప్ని రెడ్డిని వివాహం చేసుకున్నారు. రఘురాం రెడ్డి తరపున కాంగ్రెస్ మంత్రులు ,నేతలతో పాటు పొంగులేటి కుటుంబ సభ్యులు అందరూ ప్రచారం చేస్తున్నారు..ఇపుడు వియ్యంకుడు తరపున వెంకటేష్ తొలిసారి ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పై అధికారుల వేధింపులు ఆపాలి.



బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) శనివారం దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పై అధికారుల ద్వారా చేసే వేధింపులు ఆపాలి లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించిన పల్ల సుందర్ రాంరెడ్డి. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా పై ఎదురుకోలేక అధికారులు వత్తిడికి గురి చేస్తున్నారని. సోషల్ మీడియాపై ఎంత అణిచివేయాలని చూస్తే అంత ఎత్తుకు ఎదుగుతామని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఏం తప్పు చేశారని అధికారుల ద్వారా ఫోన్ చేయిస్తున్నారు. ఇకనైనా ఇలాంటి పనులు మానుకోకపోతే ఎలక్షన్ కమిషన్ కి కంప్లైం ట్ ఇవ్వాల్సి వస్తుందని ఇలాంటి ప్రవర్తన మానుకోవాలి లేకుంటే తదుపరి కార్యాచరణ తీవ్రంగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి తెలిపారు.

# గంజాయి రవాణా చేస్తున్న నలుగురు అరెస్ట్




నమస్తే హైదరాబాద్ .(హనుమకొండ ప్రతినిధి):అక్రమంగా గంజాయి రవాణాకు చేస్తున్న నలుగురు ముఠా సభ్యులను హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుండి పోలీసులు రెండు లక్షల 35 వేల రూపాయల విలువైన 9కిలోల 500గ్రాముల గంజాయితో పాటు నాలుగు సెల్ ఫోన్లు, చింత పండు బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్ట్ కు సంబందించిన హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ
పోలీసులు అరెస్టు చేసిన నిందితులైన ఈదర కృష్ణ నాగేశ్వరరావు, ఆనుమొలు వెంకట రమణ ఇరువురు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన ఈ ఇరువురు నిందితులు ఆంధ్రప్రదేశ్ సీలేరులో ప్రస్తుతం పరారీలో వున్న సురేష్ వద్ద గంజాయి కొనుగోలు చేసి దానిని ఎవరికీ అనుమానం రాకుండా చింత పండు యూరియ బస్తాల నడుమ రహస్యం భద్రపరిచిన గంజాయిని నిందితులకు హనుమకొండ లో పరిచయం వున్న మిగితా ఇద్దరు నిందితులు మహ్మద్ అబ్దుల్ రహీమ్,శ్రీకర్ త్రిపాఠిలకు అందజేసేందుకు నిందితులు నిన్నటి రోజున బస్సులో హనుమకొండ బస్టాండ్ చేరుకున్న ఇద్దరు నిందితులు హనుకొండ కు చెందిన నిందితులకు గంజాయి అందజేసేందుకు బస్టాండ్ పరిసరాల్లో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో బస్ లో వచ్చిన ఇద్దరు నిందితులు, స్థానికముగా వున్న నిందితులకు చింతపండు బస్తాల్లో భద్రపర్చిన గంజాయిని విక్రయించే క్రమంలో హనుకొండ ఎస్.ఐ శ్రవణ్ కుమార్ తన సిబ్బందితో వెళ్ళి నలుగురు నిందితులను అదుపులోకి విచారించగా నిందితులు గంజాయి క్రయ విక్రయాలు జరుగుతున్నట్లుగా పోలీసులు నిర్ధారణకు వచ్చి వారి వద్ద వున్న గంజాయి, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.గంజాయి స్మగ్లర్ల ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్పెక్టర్ సతీష్, ఎస్. ఐ శ్రావణ్ కుమార్ తో పాటు హనుమకొండ పోలీస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి

## – సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 4 : ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండి. జాహంగీర్ ను గెలిపించాలని సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ సిపిఐ ఎం పార్టీ నాయకులు కామ్రేడ్ వంజరి లక్ష్మయ్య, మరి పప్పుల నరసయ్య మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచార కార్యక్రమా నిర్వహించి మాట్లాడారు.అవినీతిపై పోరాటం చేస్తానన్న మోడీ ఇప్పుడు దేశంలో అత్యంత అవినీతి పార్టీగా బిజెపిని మార్చాడని విమర్శించారు. వేలకోట్ల దందా కొనసాగిస్తూ మరోపక్క కార్పొరేట్ శక్తులకు, అవినీతిపరులకు మొత్తం ప్రభుత్వ రంగాన్ని దారా దత్తం చేశారని ఆవేదన వెలుబుచ్చారు. ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.మరో మారు దేశంలో బీజేపీ గెలిస్తే ప్రజాస్వామ్యం పోయి నియంతృత్వత్వం పెరుగుతుందని, రాజ్యాంగం, రిజర్వేషన్లు లేకుండా చేస్తారని అందుకే ఓటుతో బిజెపిని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం, ప్రజల హక్కులను అమలు చేయాలని, సాగు తాగునీరు అందించాలని, విద్యా, వైద్యము అన్ని వర్గాల అందాలని ప్రజల కోసం కోసం పోరాడే అభ్యర్థిని గెలిపిస్తే నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తారని ఈ ఎన్నికల్లో ప్రజలందరూ ఒకసారి ఆలోచించి సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, సోషల్ మీడియా బాధ్యులు జగదీష్,నర్సింగ్ రావు,మండల నాయకులు వంజరి వెంకన్న, విష్ణుమూర్తి, దేవరాజ్, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం బలపరిచిన వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యని గెలిపించండి

## –సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి సిపిఎం బలపరిచిన వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గారిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం మండల నాయకులు సోమసత్యం అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ. దేశంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ఈ దేశాన్ని సర్వనాశనం చేసిందని. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కూడా ప్రైవేట్ పరం చేసిందని అన్నారు. రాజ్యాంగ హక్కులను పూర్తిగా కాలరాసిందని దళితుల మీద దాడులు మైనార్టీల మీద దాడులు మహిళల పైన దాడులు ఇలా అనేక రకాలుగా తన మనువాద సిద్ధాంతంతో పరిపాలన కొనసాగించిందని అన్నారు. దేశంలో అతిపెద్ద కుంభకోణం ఎలక్ట్రోల్ బ్రాండ్ల రూపంలో అవినీతి చేసిందని అవినీతి చేసిన అనేకమంది బడా వ్యాపారులను దేశం దాటించిందని అన్నారు. దేశంలో కార్పోరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని అప్పనంగా అప్పజెప్పిందని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో కొనసాగిన కెసిఆర్ హామీలు అమలు చేయకుండా పాలన కొనసాగించి ఇప్పుడు ఓట్లు అడిగే నైతికత కోల్పోయారని కెసిఆర్ ను ఎవరు నమ్మే పరిస్థితి లేరని అన్నారు. ఈ దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని లౌకిక తత్వాన్ని పెంపొందించాలన్న ఆలోచనతో ప్రజలకు మెరుగైన పాలన అందించాలని ఇండియా కూటమి ఏర్పడిందని ఇండియా కూటమికి సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని వరంగల్ పార్లమెంటు స్థానానికి ఇండియా కూటమి భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.పార్టీ శాఖలు ఉన్న గ్రామాలలో విస్తృతంగా కావ్యగెలుపు కోసం ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సిపిఎం నాయకులు మాసంపల్లి నాగయ్య, మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, పనికిరా రాజు, శ్రీలత, గోగుల సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఒగ్గుల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లేశును గెలిపించాలని కోరుతూ ప్రచారం



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరితుంగతుర్త మాజీ శాసన సభ్యులు గాధ రి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బి ఆర్ ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యమ మల్లేష్ యాదవ్ గెలుపు కోసం తిరుమలగిరి మండలము తొండ గ్రామం లో ఇంటి0టా ప్రచారం లో పాల్గొన్న మండల పార్టీ అద్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడీ మాజీ ఎంపీపీ కొమ్మి నేని సతీష్ కుమార్ , జెడ్ పి టిసి దుపటి అంజలి రవీందర్ మండల కార్యదర్శి తెడ్డు భాస్కర్ . ఈ సందర్భంగా తొండ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ బువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని కోరుతూ ఉపాధి హామీ కూలీలతో పాటు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమం లోమాజీ గ్రంథాలయ చైర్మన్ మొడేపు సురేందర్ పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ నరసింహా రెడీ యాకూబ్ నాయక్ కందుకూరి బాబు కొమ్ము భిక్షం బర్ల వెంకన్న తొండ గ్రామ శాఖ అద్యక్షులు గొలుసుల మల్లయ్య కన్నెబోయినా సోమయ్య భూతం రవి తదితరులు పాల్గొన్నారు

## త్రీ నేత్రంతో నేరాల నియంత్రణ: సిఐ మహేందర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):గ్రామాలలో కమ్యూనిటీ పోలీసింగ్'లో భాగంగా సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్న కుమార్ తో కలిసి పాలకుర్తి మండలంలోని సిరిసన్నగూడెం, వల్మిడి, ముత్తారం,మంచుప్పుల, చెన్నూరు, వైలారం,విసన్నూర్, చీమలబావితండా,లక్ష్మీనారాయణపురం గ్రామాలోని పోలింగ్ కేంద్రాలను 50 కిలోమీటర్లు సైకిల్ పై వెళ్లి సందర్శించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. నేరాలను అరికట్టేందుకు గ్రామస్తులు తమ గ్రామాల్లో సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలాప్రోత్సహించారు.పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి గ్రామస్తులకు వివరించారు.అయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో భారీగా చేరికలు

### -కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామల నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, 1000 మంది పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి రోజు రోజుకు వలసలు పెరుగు తున్నాయని అన్నారు. కారు పార్టీ చేసిన మోసాలకు నియోజకవర్గ ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. కొత్తగా చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చెయ్యాలని సూచించారు, పార్లమెంట్ ఎన్నికల్లో కావ్య అక్కని అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, కుమార్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, హరీష్, యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన హిమ్మత్ నగర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు

కందువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నమస్తే హైదరాబాద్ .(హనుమకొండ ప్రతినిధి )రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలుకు నిదర్శనమే ఈ చేరికలు అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జఫ్ఫర్ ఘఢ్ మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన సుమారు 100మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కందువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. తనని నమ్మి వచ్చే ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. అందరూ కలిసి కట్టుగా పని చేసి మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో పలువురు కాంగ్రెస్ లో చేరిక



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరితిరుమలగిరి మండలం లోని తాటిపాముల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మందుల సామెలు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పి రాజయ్య మండల అధ్యక్షులు నరేష్ , పి ఎ సి ఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిలాల్ చెరికల కమిటీ మండల అధ్యక్షులు ఎర్ర యాదగిరి మీడియా ఇంచార్జ్ కందుకూరు లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకీ సజన్ కుమార్ , విచ్చేసి బి ఆర్ఎస్ నుండి కాంగ్రె స్ లి చేరుతున్న నాయకులకు స్వాగతం పలికారు గ్రామ శాఖ అధ్యక్షులు నాని కృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు , మాజీ డైరెక్టర్ చెరుకు సోమయ్య, వార్డ్ మెంబర్ ధరావత్ రామోజీ, చెరుకు శ్రీను, కోల శ్రీను గౌడ్, కోల ఉమ , కరిపోతుల సరిత ,కథుల సులోచన, బట్టమేకల మల్లమ్మ , ఎత్తబోయిన పద్మ, పెద్ది ఎల్లమ్మ , ధరావత్ కిషన్, రమేష్ రవి వెంకన్న, శీను, కొణిదల రాములు చంద్రయ్య, లింగయ్య, తిరుపతి ,అశోక్ ,యాదగిరి, వెంకటేష్, సాయికుమార్ , పలువురి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, యామగని సుదర్శన్ , యాదగిరి, వార్డ్ మెంబర్ బిక్షం సైదులు కిష్టయ్య సామెల్ , సోషల్ మీడియా కోళ్ల నవీన్ జోగు సుమన్ పలువురు పాల్గొన్నారు

## ప్రచారంలో దూసుకు పోతున్న డా.కడియం కావ్య



నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి) :కాజీపేట, రెహ్మత్ నగర్ చౌరస్తాలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా.కడియం కావ్య ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కెట్లో కూరగాయలు అమ్ముకునే వ్యాపారులను కలిశారు. ఈ ఎన్నికల్లో తనకే ఓటు వేయాలని వారిని కోరారు. అనంతరం మార్కెట్ లో పండ్లు, కూరగాయలు, ఆకూకూరలు అమ్మారు.తరువాత గ్రేటర్ వరంగల్ 62, 63 డివిజన్ల పరిధిలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలు వివరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డా.కడియం కావ్య మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదల కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. నేను సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వమన్నారు 3 నెలలు కాకముందే ఐదు గ్యారంటీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో కూడా మహిళలకే పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పించామన్నారు. మహిళలకు 500కే గ్యాస్ కలెక్షన్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందించామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీ రజాలి కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రావణ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుంది

### మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్): బోడుప్పల్ బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకోసం తీసినటువంటి బైకు ర్యాలీ లో దురదృష్టవశాత్తు జరిగిన సంఘటనలో శ్రావణ్ అనే బిఆర్ఎస్ పార్టీ చురుకైన కార్యకర్త దుర్మరణం చెందడం చాలా బాధాకరం అని మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు శ్రావణ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా ఈ సంఘటనలో గాయపడ్డ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సంతోష్, శ్రీశైలం కు మెరుగైన వైద్య సేవల కొరకు కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స జరుగుతున్నది వారిని కూడా బిఆర్ఎస్ పార్టీ ఆదుకుంటుందని వారికి జరిగే వైద్య ఖర్చులు మొత్తం బిఆర్ఎస్ పార్టీ భరిస్తుందని తెలిపారు శ్రావణ్ కు బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు

# సినిమా



## భారత్, పాక్ ఆటగాళ్లతో సిద్ధమైన అమెరికా జట్టు..




టీ20 ప్రపంచ కప్ 2024 జూన్ నెలలో అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆతిథ్యమిచ్చి తొలిసారి టీ20 ప్రపంచకప్ ఆడుతున్న అమెరికా జట్టును కూడా ప్రకటించింది. ఇందులో అమెరికాకు విజయాన్ని అందించడానికి భారత్, పాకిస్తాన్ ఆటగాళ్లు కలిసి పనిచేయనున్నారు.టీ20 ప్రపంచ కప్ 2024 జూన్ నెలలో అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆతిథ్యమిచ్చి తొలిసారి టీ20 ప్రపంచకప్ ఆడుతున్న అమెరికా జట్టును కూడా ప్రకటించింది. ఇందులో అమెరికాకు విజయాన్ని అందించడానికి భారత్, పాకిస్తాన్ ఆటగాళ్లు కలిసి పనిచేయనున్నారు. ఇందులో 15 మంది సభ్యులతో కూడిన జట్టులో భారత్‌కు చెందిన ఏడుగురు, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. ఇప్పుడు ఈ ఇండియా-పాకిస్తాన్ ఆటగాళ్లు ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఉన్న టీమ్ ఇండియాతోపాటు, బాబర్ సేన సారథ్యంలోని పాకిస్తాన్ జట్లతో పోటీపడతారు. ఎందుకంటే అమెరికా, భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి.మోనాంక్ పటేల్ (ఇండియన్-అమెరికన్ కెప్టెన్), ఆరోన్ జోన్స్ (వైస్ కెప్టెన్), ఆండ్రీస్ గౌస్, కోరీ అండర్సన్ (న్యూజిలాండ్), అలీ ఖాన్ (పాకిస్తాన్), హర్మీత్ సింగ్ (భారతదేశం), జెస్సీ సింగ్, మిలింద్ కుమార్ (భారతదేశం), నిసర్గ్ పటేల్ (భారతదేశం), నితీష్ కుమార్ (భారతదేశం), నోష్టుష్ కెంజిగే, సౌరభ్ నేత్రలావ్కర్ (భారతదేశం), షాడ్లీ వాన్ షాల్క్‌విక్, స్టీవెన్ టేలర్, షాయన్ జహంగీర్.

## ఇంత అభిమానమేంటయ్యా..

అలాంటి స్టార్ డైరెక్టర్ తమ సినిమాపై ప్రశంసలు కురిపిస్తే ఎలా ఉంటుంది. టీజర్? చూసి ఫిదా అయిన జక్కన్న సినిమా, చిత్రయూనిట్ ను పొగుడుతూ ఏకంగా లెటర్ రాసారట. దీంతో ఆ లేఖను ఫ్రేమ్ కట్టించుకుని మరీ దాచుకున్నానని అంటున్నాడు టాలీవుడ్ డైరెక్టర్. అతడు మరెవరో కాదు.. కార్తికేయ 1, 2 వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్స్ అందుకున్న దర్శకుడు చందూ మొండేటి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు.బాహుబలి సినిమాతో తెలుగు మూవీ ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేసిన డైరెక్టర్ రాజమౌళి. ప్రభాస్, రానా, తమన్నా, అనుష్క నటించిన ఈ సినిమా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక ఆ తర్వాత ట్రిపుల్ ఆర్ సినిమాతో హాలీవుడ్ మేకర్స్ మెప్పు పొందాడు. ఈ మూవీతో ఆస్కార్ వేదికగా సత్తా చాటాడు. దీంతో ఇప్పుడు తెలుగు సినిమా వైపు ప్రపంచమంతా చూస్తోంది. అలాంటి స్టార్ డైరెక్టర్ తమ సినిమాపై ప్రశంసలు కురిపిస్తే ఎలా ఉంటుంది. టీజర్? చూసి ఫిదా అయిన జక్కన్న సినిమా, చిత్రయూనిట్ ను పొగుడుతూ ఏకంగా లెటర్ రాసారట. దీంతో ఆ లేఖను ఫ్రేమ్ కట్టించుకుని మరీ దాచుకున్నానని అంటున్నాడు టాలీవుడ్ డైరెక్టర్. అతడు మరెవరో కాదు.. కార్తికేయ 1, 2 వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్స్ అందుకున్న దర్శకుడు చందూ మొండేటి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ.. "కార్తికేయ సినిమా సమయంలో నిఖిల్ మినహా అందరం కొత్తవాళ్లమే. అప్పటికీ సినిమాపై



అంతగా బజ్ కూడా లేదు. కానీ టీజర్ రిలీజ్ అయ్యాక బాగుందంటూ రాజమౌళి ట్వీట్ చేశారు. ఎవరో ఫోన్ చేసి చెప్తే చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే సినిమా అన్నదానికంటే ఎక్కువగా సంతోషపడిపోయాము. ఆ తర్వాత ట్రైలర్, టీజర్ రిలీజ్ అయ్యాక మా టీంను అభినందిస్తూ ఒక లెటర్ రాసిచ్చారు. ఆ లెటర్ ను ఫ్రేమ్ కట్టించుకుని మరీ పెట్టుకున్నాను. సినిమా విడుదలకు ముందే జక్కన్నను ఇంప్రెస్ చేయడం.. నా తొలి చిత్రానికే రాజమౌళి నుంచి ప్రశంసలు రావడం చాలా సంతోషంగా అనిపించింది'' అంటూ చెప్పుకొచ్చారు.సాధారణంగా తనకు సినిమా, ట్రైలర్, టీజర్ నచ్చితే ట్విట్టర్ వేదికగా రియాక్ట్ అవుతుంటారు రాజమౌళి. అలాగే చిన్న, పెద్ద సినిమాలు అని తేడా లేకుండా డైరెక్షన్, మేకింగ్ నచ్చితే ప్రశంసలు కురిపిస్తారు. ప్రస్తుతం చందూ మొండేటీ తండేల్ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో అక్కినేని నాగచైతన్య, న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి జంటగా నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. మత్స్యకారుల జీవితాల నేపథ్యంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన గ్లింప్స్ ఆకట్టుకున్నాయి.

## అమెరికాలో జరిగిన ఆ ఘటన..




పెళ్లి తర్వాత కొంతకాలంపాటు సినిమాలకు దూరంగా ఉన్న వీరిద్దరు.. బుల్లితెరపై అతిపెద్ద రియాల్టీ షో బిగ్ బాస్ మూడో సీజన్ లో పాల్గొని తెలుగు ప్రజలకు మరింత దగ్గరయ్యారు. అయితే ఈ షో సమయంలో వితికాపై నెగిటివిటీ ఎక్కువగా వచ్చింది. దీంతో చాలారోజులు డిప్రెషన్ లో ఉండిపోయింది. ప్రస్తుతం యూట్యూబ్ లో సొంతంగా ఛానల్ ఓపెన్ చేసి యూట్యూబర్ గా మారింది. ఫ్యామిలీ విషయాలను షేర్ చేస్తూ బిజీగా ఉంటుంది.తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరంలేని పేరు వితికా షేరు. 2009లో ప్రేమించే రోజుల్లో మరి సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. ఆ సినిమా తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కథానాయికగా సరైన అవకాశాలు రాకపోవడంతో అటు సెకండ్ హీరోయిన్?గానూ.. సహాయ పాత్రలలోనూ కనిపించింది. న్యాచురల్ స్టార్ నాని నటించిన భీమిలి సినిమాలో కనిపించింది. 2015లో యంగ్ హీరో వరుణ్ సందేశ్ జోడీగా పడ్డానండీ ప్రేమలో నటించింది. అదే ఏడాది వీరిద్దరు వివాహబంధంలోకి అడుగుపెట్టారు. పెళ్లి తర్వాత కొంతకాలంపాటు సినిమాలకు దూరంగా ఉన్న వీరిద్దరు.. బుల్లితెరపై అతిపెద్ద రియాల్టీ షో బిగ్ బాస్ మూడో సీజన్ లో పాల్గొని తెలుగు ప్రజలకు మరింత దగ్గరయ్యారు. అయితే ఈ షో సమయంలో వితికాపై నెగిటివిటీ ఎక్కువగా వచ్చింది. దీంతో చాలారోజులు డిప్రెషన్ లో ఉండిపోయింది.

ప్రస్తుతం యూట్యూబ్ లో సొంతంగా ఛానల్ ఓపెన్ చేసి యూట్యూబర్ గా మారింది. ఫ్యామిలీ విషయాలను షేర్ చేస్తూ బిజీగా ఉంటుంది.ప్రస్తుతం వరుణ్ సందేశ్ సినిమాలతో బిజీగా ఉండగా.. యూట్యూబర్ గా రాణిస్తుంది వితికా. కానీ వీరిద్దరి గురించి నిత్యం ఓ ప్రశ్న సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతుంది. పిల్లలెప్పుడు కంటారు ? అని.. ఎనిమిదేళ్లుగా ఈ ప్రశ్న విని విని విసిగెత్తిపోయానని తెలిపింది వితికా. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వితికా పిల్లల్ని కనకపోవడంపై రియాక్ట్ అయ్యింది. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. తమ ఫ్యామిలీలోని చిన్నపిల్లలను చాలా జాగ్రత్తగా చూసుకుంటానని తెలిపింది. పిల్లలను కనకపోవడానికి తనకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చింది."2016లో పెళ్లైన తర్వాత మేము అమెరికాలో సెటిల్ అయిపోవాలని అక్కడకు వెళ్లాం. అక్కడే కొంతకాలం ఉన్నాం. 2018లో ప్రెగ్నెంట్ అయ్యాను. అందరికి చాలా సంతోషంగా చెప్పాం. కానీ కొన్నిరోజులకే గర్భస్రావం అయ్యింది. ఇండియాకు వచ్చాకా రెండు నెలలకు మళ్లీ ఆసుపత్రికి వెళ్తే ప్రెగ్నెంట్ అని చెప్పారు. కొద్ది రోజుల క్రితమే గర్భస్రావం అయ్యిందని చెప్పాను. అప్పుడు డాక్టర్ స్కానింగ్ చేయడంతో బేబీ చిన్న ముక్క లోపలే ఉండిపోయిందని అన్నారు. మరోసారి అబార్షన్ చేసి గర్భసంచి క్లీన్ చేశారు. ఆ ఘటన తర్వాత మేమిద్దరం బిగ్ బాస్ కు వెళ్లాం. తర్వాత ప్రాజెక్ట్స్ రావడం.. ఫైనాన్సియల్ గా సెటిల్ కావడం జరిగింది. పిల్లలను ఎవరు వద్దనుకుంటారు. ఆ క్షణం వస్తే అందరికీ తప్పకుండా చెప్తాము" అంటూ చెప్పుకొచ్చింది వితికా.

## శరీరంలో రక్తం గడ్డకట్టడానికి కారణాలు ఇవే..

శరీరంలో రక్తం గడ్డకట్టడం చాలా ప్రమాదకరం. ఫలితంగా పలు రకాల ప్రాణాంతక సమస్యలు తలెత్తుతాయి. అసలు శరీరంలో రక్తం గడ్డకట్టడానికి ప్రమాద కారకాలు ఏమిటి? వాటిని ఎలా నిరోధించాలి? వంటి విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. రక్తం గడ్డకట్టడానికి దారితీసే కారణాల్లో అనేక అంశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ప్రారంభ దశలో దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే రక్తం గడ్డకట్టి గుండెపోటు.. శరీరంలో రక్తం గడ్డకట్టడం చాలా ప్రమాదకరం. ఫలితంగా పలు రకాల ప్రాణాంతక సమస్యలు తలెత్తుతాయి. అసలు శరీరంలో రక్తం గడ్డకట్టడానికి ప్రమాద కారకాలు ఏమిటి? వాటిని ఎలా నిరోధించాలి? వంటి విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. రక్తం గడ్డకట్టడానికి దారితీసే కారణాల్లో అనేక అంశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ప్రారంభ దశలో దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే రక్తం గడ్డకట్టి గుండెపోటు, స్ట్రోక్‌లకు దారితీస్తాయి. ఇది ప్రాణాంతకం కావచ్చు. చాలా సందర్భాలలో గుండెపోటు, స్ట్రోక్‌లకు రక్తం గడ్డకట్టడమే ప్రధాన కారణం.గర్భనిరోధక మాత్రలు వేసుకునే ప్రతి 1 మిలియన్ మహిళల్లో 1200 మందికి రక్తం గడ్డకట్టే ప్రమాదం ఉందని మెట్రో హాస్పిటల్‌లోని కార్డియాలజిస్ట్ డాక్టర్ సుధీర్ గుప్తా చెబుతున్నారు. కాబట్టి శరీరంలో రక్తం గడ్డకట్టడానికి ఉన్న ప్రధాన కారణాలలో గర్భనిరోధకాలు కూడా ఒక ముఖ్య అంశమే. రాజీవ్ గాంధీ హాస్పిటల్ కార్డియాలజీ విభాగం డాక్టర్ అజిత్ జైన్ ఏం చెబుతున్నారంటే.. కరోనా వైరస్ కారణంగా థ్రోంబోసైటోపెనియా సింద్రోమ్ (%టీటీఎస్%)తో థ్రాంబోసిస్ చాలా సందర్భాలలో సంభవిస్తుంది. ఈ వైరస్ గుండె ధమనులలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. దీంతో గుండెపోటు కేసులు పెరుగుతున్నాయని అన్నారు. అలాగే ప్రతి 1



మిలియన్ ధూమపానం చేసేవారిలో 17,000 మందికి రక్తం గడ్డకట్టే సమస్యలు ఉన్నాయి. అలాగే ఈస్ట్రోజెన్ ఉన్న మందులు తీసుకుంటే రక్తం గడ్డకట్టే ప్రమాదం ఉందని డాక్టర్ కుమార్ హెచ్చరిస్తున్నారు. శరీరంలో కొవ్వు పెరగడం, మధుమేహం, కీళ్లనొప్పులు, అధిక బీపీ వల్ల కూడా ఈ సమస్య తలెత్తుతుందని ఆయన పేర్కొన్నారు. రక్తం గడ్డ కట్టితే రక్త ప్రవాహానికి అంతరాయం ఏర్పడి ఒక్కోసారి ప్రాణాలు కూడా పోయే పరిస్థితి సంభవిస్తుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..